# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

---

Fifth Day of the Third Session of the
Andhra Pradesh Legislative Assembly.

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday the 18th August, 1983

The House met at Half-past-Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### Enhancement of Amount of Aid to the Victims in Fire Accidents

31—

*417–(B) Q.—Sarvasri S. Prabhakara Rao (Narsannapet) and K. Kalavenkata Rao (Vunkur) :— Will the Minister for Revenue be pleased to state :

Whether there is a proposal with the Government to enhance the amount of aid from Rs. 150/ that is being given to the victims who lost their houses in the fire accidents?

రెవెన్యూశాఖ మంత్రి (శ్రీ పి. మహేంద్రనాథ్:—అవునండీ.

శ్రీ కె. కళా వెంకటరావు :—ప్రతిపాదన వుందని ఆరు మాసాల క్రితమే మంత్రిగారు చెప్పారు. మరి దీనిని ఎంతకు పెంచుతారు ? ఎంత కాలంలో ప్రతిపాదన వస్తుంది ఈ రకంగా కాంపెన్సేషన్ మొత్తాన్ని పెంచడానికి లక్షల కోట్ల వరకూ ఒప్పుకుంటారు కానీ తాలూకాకు అగ్నిమాపక దళాన్ని పెట్టే ఆలోచన ఏమైనా ఉందా? లక్ష రూపాయల డొనేషన్ కావాలి అంటున్నారు. కొన్ని సెంటర్లలో ఇంత మొత్తం రావడం కష్టం. కనుక అటువంటి చోట్ల ప్రభుత్వమే ఈ మొత్తమును భరించే ఆలోచన ఉందా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— అధ్యక్షా, గతంలో శాసన సభ సమావేశమయినప్పుడు సభ్యుల సూచనలను, మా హామీలను దృష్టిలో ఉంచుకుని, అగ్ని

---

*An Asterisk before the name indicates confirmation by the Member.

ప్రమాదాలలో ఇళ్ళు కోల్పోయిన వారికి ప్రస్తుతమున్న రూ. 150 కాకుండా రూ. 250 పెంచే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోంది. రెవెన్యూ శాఖ తరఫున ఈ ప్రతిపాదనను పరిశీలించే కార్యక్రమం పూర్తి అయింది. ఆర్థిక శాఖ మంత్రి గారి ఆమోదం పొందిన వెంటనే ఆదేశాలు జారీ చేయడం జరుగుతుంది.

శ్రీ కె. కళా వెంకటరావు :— తాలూకా హెడ్ క్వార్టర్లలో ప్రజలు అగ్నిమాపక దళాల కోసం లక్ష రూపాయలు కట్టలేమంటున్నారు. కాబట్టి అది లేకుండా పెట్టే ఆలోచన ఉందా ?

శ్రీ పి. మహేంద్రనాథ్:— పరిశీలిస్తాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రేకల్):— మంత్రిగారు అగ్ని ప్రమాద బాధితులకు రూ. 250 వరకూ పెంచుతామంటున్నారు. కనీసం గుడిసె వేసుకున్నా, కట్టెలు, తడికెలు రావడం కష్టం. దయచేసి ఈ మొత్తాన్ని రూ. 1000 కు పెంచుతారా ? అగ్ని ప్రమాదంలో ఇళ్ళు మొదలైన సమస్త ఆస్తిని కోల్పోతారు కనుక వారికి ఏమీ మిగలదు. కనీసం తలదాచుకోవడానికైనా రూ. 1000 ఇచ్చే పద్ధతిని గురించి ఆలోచిస్తారా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ప్రస్తుతం రూ. 250 పెంచాలనుకుంటున్నాము. వారు చెప్పినట్లు కలప సామగ్రిని ఫారెస్టు డిపార్టుమెంటు అందించే ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : — ఉచితంగా ఈ అగ్ని ప్రమాద బాధితులకు కట్టెలు ఇచ్చే ఆలోచన ఉందా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ : — పరిశీలిస్తాము.

శ్రీ ఎం. వి. శివరామకృష్ణా రెడ్డి (దుగ్గిరాల) :— రూ. 7,000 లతో పక్కా ఇండ్ల నిర్మాణం తలపెట్టిన కార్యక్రమంలో, ఈ అగ్ని ప్రమాదాలకు లోనైన వారికి ముందుగా ప్రిఫరెన్సు ఇచ్చే ఆలోచన ఉందా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— పరిశీలిస్తాను అన్నాను కదా ?

కుమారి టి. వెంకట రత్నం (చీపురుపల్లి) :—ఈ వేసవి కాలంలో చాలా చోట్ల అగ్ని ప్రమాదాలు జరుగుతుంటాయి. దీని వలన ప్రజలకు ప్రస్తుతమిచ్చే రూ. 250 చాలవు. సోదర శాసన సభ్యులు చెప్పినట్లుగా ఈ ప్రమాదాల వల్ల ఇండ్లు కాలిపోయిన చోట ముందుగా గృహ నిర్మాణం చేపట్టవలసిందిగా కోరాను. అది ఎంత వరకూ అయింది మునిసిపాలిటీ ఏరియాలలో గుడిసెలకు భీమా పథకం పెట్టారు. అదే రకంగా గ్రామీణ ప్రాంతాలలో కూడా ఈ పథకాన్ని పెట్టే ప్రతిపాదన ఉందా ? ఉంటే ఎప్పటి లోగా చేస్తారో?

శ్రీ పి. మహేంద్రనాథ్ :—ఈ భీమా ప్రతిపాదనను ఇంత వరకూ ప్రవేశ పెట్టాము. కానీ భీమా ప్రీమియం చెల్లించాలంటే ప్రభుత్వానికి రూ. 2 కోట్ల 73 లక్షలను హట్ ఓనర్లు తరఫున చెల్లించాలి. ఇది చాలా పెద్ద

మొత్తం. కనక భీమా పథకాన్ని ఆపేశాము. అదనంగా ఆర్థిక సహాయం పెంచే ప్రతిపాదన పరిశీలనలో ఉంది.

కుమారి టి. వెంకట రత్నం:— ఈ అగ్ని ప్రమాదాల వలన ఊళ్ళకు ఊళ్ళు తగలబడితే ఎంతో కొంత మొత్తం సహాయంగా ఇస్తున్నారు. ఆ విధంగా కాక భీమా పథకాల ద్వారా చేస్తే బాగుంటుంది కదా? ప్రతి తాలూకా హెడ్ క్వార్టర్సు లో అగ్నిమాపక దళం పెట్టే ఆలోచన ఉంటుందన్నారు. దాని విషయం ఏమీ తెలీ లేదు. కాబట్టి ముందుగా అన్ని ప్రాంతాలకు కాకుండా, ముందు, వెనుకబడిన ప్రాంతాలలో ఏహో ఒకటో రెండో ప్రాంతాలను తీసుకుని ఒక్కొక్క జిల్లాను కవర్ చేస్తే బాగుంటుంది. ఈ విషయాన్ని పరిశీలించాలి.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— క్రమంగా ఈ కార్యక్రమాన్ని విస్తరింప చేయడానికి పరిశీలిస్తాము. భీమా విషయంలో 50 శాతం హట్ ఓనర్లు ప్రిమియం చెల్లించాలి. వారు చెల్లించలేకపోతున్నారు.

శ్రీ బి. సమ్మయ్య (పర్కాల) :— మంత్రిగారు రూ. 250 కు పెంచే ప్రతిపాదన పరిశీలనలో ఉంది అన్నారు. అట్లా కాకుండా ప్రభుత్వానికి నిజంగా పెంచే ఆలోచన ఉంటే రూ. 250 కాకుండా కనీసం రూ. 500 లేదా రూ. 1000 కి పెంచితే బాగుంటుంది. ఈ విషయంలో ప్రభుత్వం ముందుకు వస్తుందా? నిరాశ్రయులైన ప్రతి వారికి పక్కా ఇండ్లను నిర్మిస్తామని ప్రభుత్వం అంటున్నది కనుక, ఈ అగ్ని ప్రమాదంలో ఇళ్లు కోల్పోయిన వారికి కూడా పక్కా ఇండ్ల నిర్మాణం ప్రయారిటీ బేసిస్ మీద తీసుకుంటే బాగుంటుంది. పేదలకు నిజంగా సేవ చేయాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉంటే, ఈ పనికి పూనుకుంటాము.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఆయా ప్రాంతాలలో ఇండ్లు కోల్పోయిన హరిజనులకు, గిరిజనులకు, హౌసింగ్ స్కీము క్రింద ఇండ్లు నిర్మించే పథకం చేపట్టాము.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ (సుజాతనగర్) :— రూ. 15 లాండ్ రెవెన్యూ చెల్లించే వారికే ఈ రిలీఫ్ అందుతోంది. దీని వల్ల అనేక మందికి, అనేక గ్రామాలలో ఈ రిలీఫ్ అందడం లేదు. కనుక డిస్క్రిమినేషన్ లేకుండా ప్రభుత్వం ఇస్తామన్న సహాయం అందరకూ వర్తింపజేస్తే బాగుంటుంది.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— వారు ఇచ్చిన సూచనలను కూడా పరిశీలిస్తాం.

శ్రీ ఎస్. వెంకటరత్నం (గుంటూరు II) :— రూ. 150 లైనా సహాయం క్రింద రాదు, సొలేషియం మాత్రమే. పర్మనెంటు బేసిస్ పై ఇండ్లు కట్టించే కార్యక్రమం మనం తీసుకున్నాం. ఆ కార్యక్రమంలో ఈ విక్టిమ్స్ కు ప్రిఫరెన్స్ ఇచ్చి ఇండ్లు కట్టిస్తారా అని అడిగితే సమాధానం లేదు. గుంటూరులో లక్ష్మీపురంలో ఇటీవల అగ్ని ప్రమాదం జరిగింది. బాపట్లలో ఘోరమైన అగ్ని ప్రమాదం జరిగింది. ప్రత్యేకంగా వారికి ప్రిఫరెన్స్ ఇచ్చి పర్మనెంటు ఇండ్లు కట్టిస్తారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— బలహీన వర్గాలకు ప్రభుత్వం చేపట్టిన గృహ నిర్మాణ పథకం క్రింద హరిజనులైనా ఇతర పేదలైనా అగ్ని బాధలకు గురి అయితే నివాస గృహాలు కట్టించే కార్యక్రమం ప్రభుత్వ పరంగా చేపట్టబడుతుంది.

శ్రీ ఎస్. వెంకటరత్నం :—బలహీన వర్గాల కార్యక్రమం క్రింద కాకుండా అగ్ని ప్రమాదానికి గురి అయిన సందర్భంలో వెంటనే సహాయం చేస్తారా ? ఎపార్ట్ ఫ్రం ది స్కీమ్.

శ్రీ పి. మహేంద్రనాథ్ :—పరిశీలిస్తాం.

శ్రీ ఎం. నారాయణ రావు (సోంపేట) :—గతంలో ఇండ్లు కాలిపోతే లోన్సు ఇస్తే తీర్చుకుంటామని ప్రజలనుంచి ప్రతిపాదన వచ్చింది. ఆ ప్రతిపాదనపై ఆలోచిస్తున్నారా? ఫైర్ ప్రూఫ్ మెటీరియల్ వారికి ఇస్తే ప్రమాదాలు తగ్గుతాయి. సహాయంతో బాటు ఫైర్ ప్రూఫ్ మెటీరియల్ ఉచితంగానో లోన్‌గానో ఇచ్చే ప్రతిపాదన ఉందా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఆర్థిక సహాయంతో బాటు ఫారెస్టు డిపార్టుమెంటు వారు కలప సహాయం చేయాలనే ఆలోచన ఉంది.

## Finding of Gold and Silver Coins of ancient ages in Prabhulaveedu Village, Badvel Tq. Cuddapah Dist.

32—

*675 Q.–Dr. D. L. Ravindra Reddy (Mydukur) :— Will the Minister for Revenue be pleased to state :

(a) whether it is a fact that silver and gold coins of ancient ages weighing nearly 10 K.Gs. were found during the excavation of a channel in Prabhulaveedu village of Badvel Taluk, Cuddapah district; and

(b) if so, the action taken by the Government?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— (ఎ) లేదండీ. ప్రభులవీడు పాతగ్రామ స్థలంలో మట్టి త్రవ్వి ఎత్తేటప్పుడు 'కందిపప్పు' పరిమాణంగల 129 చిన్న బంగారు నాణాలు మాత్రమే దొరికాయి. వీటి మొత్తం బరువు 24 గ్రాముల 75 మి. గ్రాములు.

(బి) నిధి నిక్షేపాల చట్టం వివిధ నిబంధనల క్రింద నియమాల క్రింద అవసరమైన విధంగా కడప జిల్లా కలెక్టరు శాసనపరమైన చర్యను తీసుకుంటున్నారు.

డా. డి. ఎల్. రవీంద్ర రెడ్డి :— ఇంటికి పునాది తీసే సందర్భంలో ఈ బంగారు నాణాలు దొరికాయి. పునాది తీసిన కూలికి కొన్ని నాణాలు ఇచ్చారు. గ్రామ ఉపసర్పంచ్‌కు తెలిసిన మీదట బద్వేలు వచ్చి తహసిల్దారుకు హాండోవర్ చేసారు. తహసిల్దారు ఎట్టి చర్య తీసుకోలేదు. కరణం, మునసబులను విచారించి వెళ్ళారు. తహసిల్దారు, సర్కిలు ఇన్‌స్పెక్టరు కొన్ని నాణాలు

తీసుకున్నట్లు వార్తలు అందాయి, తరువాత దీనిపై విచారణ జరపాలని కలెక్టరు గారికి జాయంటు కలెక్టరు గారికి గ్రామ ఉపసర్పంచ్ చెబితే రెండు మాసాల తరువాత జాయంట్ కలెక్టరు వచ్చి విచారణ జరిపారు. గ్రామ మునసబును సస్పెండు చేసారు. చాలా ఎక్కువ నాణాలే దొరికాయి. వాటిని దాచి పెట్టారు. దీనిపై సమగ్రమైన దర్యాప్తు జరిపి తహసిల్దారు, సర్కిలు ఇనస్పెక్టరు కాజేసిన నాణాలను తెప్పించే ప్రయత్నం చేస్తారా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— అటువంటి సమాచారం నా వద్ద లేదు. విచారణ జరిగింది. 129 నాణాలను స్వాధీనం చేసుకున్నారు. వాటిని కలెక్టరు కార్యాలయంలో భద్రపరిచారు.

## Irregular Selection of Candidates to different Posts by Director of Adult Education

33—

*416-(N) Q.—Sarvasri M. Omkar, (Narsampet) N. Raghava Reddy, M. Ramkishan Rao, (Khammam) M. Yerraiah Reddy (Bhadrachalam) and Smt. M. Swarajyam (Tungaturthi) :—Will the Minister for Education be pleased to state:

(a) whether it is a fact that the Director of Adult Education irregularly selected hundreds of candidates to different posts during October to December, 1982 and they are yet to be confirmed;

(b) whether it is a fact that the said appointments made by the Director are subsequently cancelled by the Government;

(c) whether it is also a fact that the said Director is misappropriating and misusing huge funds of the department ; and

(d) if so, the action taken thereon?

Minister for Education (Sri P. Ananda Gajapathi Raju):—

(a) & (b) Interviews and written tests were conducted by the former Director of Adult Education Sri C.N.V. Subba Reddy for selection of candidates to the posts of Supervisors during the period from October to December, 1982 in certain Districts. When complaints were received that these selections were not being done on proper lines, the Director of Adult Educatiou was asked not to proceed with the further interviews and the examinaticns are to be conducted on more scientific lines. Government would conduct separate tests for these posts prescribing proper qualifications.

(c) & (d) A regular Anti Corruption Bureau enquiry has been ordered into the allegations levelled agaianst the former Director of Adult Education and suitable action will be taken by the Government on receipt of the enquiry report.

Sri M. Omkar:—Sir, will the Hon'ble Minister place the Report of enquiry Officer on the Table of the House? At what stage the enquiry by the A.C.B. is?

Sri P. Anandagajapathi Raju:—Sir, I have no objection to lay the Report on the Table of the House, when it was completed and that will be done soon.

Sri M. Omkar:—Sir, I have asked two supplementaries. One is about question A and B for which the Hon'ble Minister was pleased to state that the enquiry was conduct d. I have asked for the Report of the enquiry to be placed on the Table of the House and the Minister has also accepted and I am greatful to him. When it will be placed? Regarding question C and D, at what stage the enquiry is and when it will be completed?

Sri P. Anandagajapathi Raju:—Sir, the enquiry is going on and it will be finished soon.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:—ఎసిబి ఇంక్వైరీ సంవత్సరాలు పడుతున్నది. ఇంత కాలంలో పూర్తి అవుతుంది అనేది దీనికి లేదా? పోయిన శాసన సభలో ఎలక్ట్రిసిటీ బోర్డు డిబెంచర్సు పై ఎసిబికి రిఫర్ చేయబడింది. ఇప్పటికి ఏమైనదో తెలియదు. అట్లా కాకుండా ఇంత టైం లోపల పూర్తి కావాలని నిర్ణయించి త్వరలో పూర్తి అయ్యేటట్టు చూస్తారా?

Sri P. Anandagajapathi Raju;—Sir, It was referred to the A.C.B, in March 1983 and as soon as the Report is ready, we will exped te it and see that tt will be placed on the Table of the House.

శ్రీ కె. లక్ష్మారెడ్డి (చేవెళ్ళ):—ఇరెగ్యులారిటీస్ ఉన్నాయని చెప్పారు. క్రొత్త గవర్నమెంటు వచ్చిన తరువాత ఫండ్స్ ఏమైనా ఇచ్చారా?

Sri P. Anandagajapathi Raju: — Sir, there are some irregularities which are proved prima facie and therefore it was referred.

Sri K. Lakshma Reddy:—Sir, I agree that irregularities might be there. Is it a fact that funds were not given for Adult Education after the new Government has taken over?

Sri P. Anandagajapathi Raju:—Sir, regarding the funds for Adult Education, a separate question be put and I have no answer here.

Sri M. Omkar:—Sir, the Hon'ble minister has agreed that he would place the enquiry Report on the Table of the House and so, we are not putting supplementaries. I request the Hon'ble Speaker to give us time to put some supplementaries when it is placed on the Table of the House.

Mr. Speaker:—Yes.

## Collection Of Money For Admission By Management Of B.ED.,College At Vakadu In Nellore Dist.

34—

*474-Q.—Sri Nallapareddi Chandrasekhar Reddy (Venkatagiri): Will the Minster for Education be pleas d to state:

(a) whether it is a fact that the Honourable Minister for Education has received representations from the Lok Sabha Member, Nellore and other Public personalities since five years, stating that the management of B.ED., College at Vakadu (Vidyanagar) in Nellore District is collecting money for admissions;

(b) if so, action taken in the matter so far; and

(c) whether the rule of reservations is being followed in the admissions in the said college?

Sri P. Anandagajapathi Raju:—

(a) Yes, Sir.

(b) The matter was got enquired into by the Regional Joint Director of Higher Education, Guntur. The report reveals that there is circumstantial evidence in the matter of collection of donations. but there is no direct evidence to prove that donations ranging from Rs. 5, 000/- to Rs. 6,000/- were collected from each student at the time of admissions. However the matter will be further enquired into and necessary action taken.

(c) (The rule of resrvation though not strictly followed belonging to S.C./S,C. were taken during these years.

శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి (వెంకటగిరి):-డొనేషన్స్ వసూలుచేసినట్లుగా ఋజువు చేయటానికి సిద్ధముగా వున్నాము. ఒక ఉన్నతాధికారిని విచారణకు ఏర్పాటు చేస్తారా?

Sri P. Anandagajapathi Raju:—Sir, a report was received from the Regional Joint Director of Higher Education on 12-5-83 and on 12-8-83, the Report was received by the Government and we are definitely going to take action in the matter.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు (ఉదయగిరి):—కొద్దిగా ఎవిడెన్స్ దొరికింది. మరల విచారణ జరిపిస్తామని చెప్పడం ఆశ్చర్యముగా ఉంది. అసెంబ్లీ అయిన తరువాత ఆలోచిస్తామంటే కన్సిడర్ చేసిన గవర్నమెంటు కన్సిడర్ అయింది. ముఖ్యమైన సమస్య. రిపోర్టు వచ్చిన తరువాత వెంటనే చర్య తీసుకోవాలి. The enquiry was conducted by the Regional Joint Director and they

came to the conclusion that there is circumstantial evidence to believe that donations were collected. Then what more is necessary, I just cannot understand the question. What is the action that the Government has already taken in this matter? 2 or 3 or 4 days are sufficient to solve such an important issue. I request the Minister to be specific in his reply. What is the action the Government propose to take on the Management of the College?

Sri P. Anandagajapathi Raju :—Sir, what we received was a preliminery report. After that the Report is processed by Government and definitely necssary action will be taken and that the Government will not hide anybody or will not cover anybody. It will be totally exposed.

Sri S. Jaipal Reddy (Kalwakurthi) :—Sir, I am not putting any question on this particular question. But I would like to point out to the Minister that there is an organic connection between the admissions and collections. We recently adopted a piece of Law, whereby all admissions to all colleges including B.Ed. colleges should be regulated on the basis of merit. What steps have this Government taken following this piece of legislation, to see that admissions to atleast B.Ed. colleges are regulated strictly on merit?

Sri P. Anandagajapathi Raju :—Sir, in this particular case, it is a college of education and now you may kindly note that the admissions are made on the basis of an admission test and the list if prepared by the University and then from the University it is sent to the colleges and therefore there cannot be any discretion in colleges in matters of selection of candidates.

శ్రీ ఎ. రామనారాయణ రెడ్డి (నెల్లూరు):—నెల్లూరులో వున్న గవర్నమెంటు బి.ఇడి కాలేజి నుంచి కొన్ని సీట్స్ తీసి ఈ ప్రయివేటు యాజమాన్యానికి ఎందుకు ఇవ్వడం జరిగింది?

Sri P. Anandagajapathi Raju:—Regarding this, I request you to place another question in the House and I will answer it.

శ్రీ ఎ. రామనారాయణ రెడ్డి :— ఇది దీనికి సంబంధించిన ప్రశ్న. గవర్నమెంటు బి.ఇడి కాలేజీ నుంచి కొన్ని సీట్స్ తీసి ప్రయివేటు యాజమాన్యానికి యిస్తే వారు వాటిని అమ్ముకొనే స్థితి వచ్చింది. అలా వారికి యివ్వడం జరిగినదా? దాని ఫలితముగా ప్రభుత్వ కాలేజీలో సీట్స్ పెంచడం జరిగినదా?

Sri P. Anandagajapathi Raju :—Sir, as this information is not available here, a separate question may be put.

శ్రీ వసంత నాగేశ్వరరావు (నందిగామ) :— కాపిటేషన్ ఫీజును రద్దు చేస్తూ చట్టము చేసిన తరువాత కూడా వాకాడులోనే కాదు, రాష్ట్రములోని అన్ని ప్రైవేటు విద్యాసంస్థలు 4 నుంచి 10 వేల వరకు డొనేషన్ తీసుకొంటున్న

పరిస్థితి వుంది. ఎల్ కేజీ, యుకేజీ నుంచి తీసుకొంటున్నారు. ఇలా వసూలు చేస్తున్నట్లు ప్రభుత్వ దృష్టికి రాలేదంటే చాలా సిగ్గుచేటైన విషయం. వసూలు చేయకుండా వుండేదానికి ఏ విధమైన నిఘా ఏర్పాటు చేయబోతున్నారు?

Sri P. Anandagajapathi Raju :— Sir, the Act has been passed banning the capitation fee both in the Assembly and Council but what is more important is the Rule under the Act has yet to be framed and when the rules under the Act are framed then, definitely the cases would be harshly dealt with. In the meanwhile, in any case, if there are any specific incidents to the effect that the capitation fee is collected, if they bring to my notice immediate action would be taken.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—రూల్స్‌ని ఎప్పుడు ఫ్రేమ్ చేస్తారు? అడ్మిషన్స్ జరుగుతున్నాయి. లోపాయికారిగా తీసుకొంటున్నారు. కృష్ణా జిల్లాలో ముఖ్యమంత్రి గారి నియోజకవర్గములోనే ఒక పాలిటెక్నిక్‌లో సీటుకు 10 వేలు తీసుకొన్న పరిస్థితి వుంది. కనుక దీనిపై గట్టి నిఘా ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏమైనా వున్నదా?

Sri P. Anandagajapathi Raju :— Sir, as I mentioned earlier, the Rules of the Act are still not framed. Nevertheless, we will definitely take very strict view of this and see that it is implemented.

Mr. Speaker :— Question S. No. 35 is postponed at the request of the concerned Members.

### Recovery of Loans by Repalle Agricultural Bank without giving Tractors

36—

*413-(K) Q.—Sri M. Venkaiah Naidu (Udayagiri):— Will the Minister for Agriculture and Co-operation be pleased to state:

(a) whether the Government and the Chief Minister received any representations from Sri P. Tataiah, Sri Rayana Punnaiah and Sri Vicharapu Venkateswarlu alleging that the Repalle Agricultural Bank is demanding them to repay the loans for three tractors with compound interest without giving tractors to them;

(b) if so, whether enquiry has been conducted into it;

(c) whether it is a fact that the Central Co-operative Bank has issued orders to suspend the Secretary of the said bank who is alleged to be at fault in the said matter; and

(d) if so, the action taken thereon?

వ్యవసాయ, సహకార శాఖమంత్రి (శ్రీ కె. జానారెడ్డి):—

(ఎ) అవునండీ.

(బి) అవునండీ. విచారణ జరిపించడం జరిగింది.

(సి) లేదండీ. సస్పెండ్ చేయాలని మాత్రం ఉత్తర్వు జారీచేయలేదు.

(డి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— ఉత్తర్వులు జారీ చేయలేదు అన్నారు ఎప్పుడు చేస్తారో చెబితే సప్లిమెంటరీలు అడగడానికి వీలుగా వుంటుంది.

శ్రీ కె. జానారెడ్డి:—సస్పెండ్ చేయడానికి ఉత్తర్వులు జారీ చేశారా అంటే సస్పెన్షన్‌కి ఉత్తర్వులు జారీ చేయలేదని చెప్పాను. 1978 లో అతనిమీద తగిన చర్య తీసుకొనడానికి బ్యాంక్ మేనేజిమెంటును ఆదేశించడంజరిగింది, దాని మీద విచారణ చేసి వార్నింగ్ యిచ్చి వదలివేయడం జరిగింది.

9-00 a.m. శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:— ట్రాక్టర్స్ కొరకు రైతులు లోన్‌కు అప్లయి చేస్తే లోన్ శాక్షన్ చేసి ట్రాక్టర్లు రైతులకు ఇవ్వకుండా డబ్బు కంపెనీకి ఇస్తే కంపెనీవారు, బ్యాంకు వారు, సెక్రటరి కుమ్మక్కుఅయి ఆ డబ్బు డ్రా చేసుకున్నారు. రైతులకు ట్రాక్టర్లు ఇవ్వలేదు, పది సంవత్సరాల తరువాత మీరు ట్రాక్టరు తీసుకున్నారు కనుక వడ్డీ, అసలు కట్టాలని నోటీసు ఇస్తే ఆ విషయం మంత్రిగారి దృష్టికి తీసుకురావడం కూడా జరిగింది. రైతులు కోర్టుకు వెళ్లినప్పుడు కోర్టు వారు, బ్యాంకు వారు చెక్ ఇస్యూ చేశారు కనుక ట్రాక్టరు ఇవ్వకపోవడం వాస్తవం అయినా మేము ఏమీ చేయలేము, వారు చెల్లించవలసిందే అని తీర్పు ఇచ్చారు. Court also admitted that tractor is not supplied to these applicants. రైతులకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దటానికి ప్రభుత్వం అధికారుల నుండి ఆ డబ్బు వసూలు చేయాలి. రైతులను ఆదుకోటానికి పూను కోవాలి. కాని వారిని వార్నింగ్ ఇచ్చి వదిలిపెట్టారు. ప్రభుత్వం ఈ విషయాన్ని పునరాలోచించి ట్రాక్టరు ఇవ్వకుండా డబ్బు తీసుకున్న అధికారులపై చర్య తీసుకుని రైతులు డబ్బు కట్టే పరిస్థితి లేకుండా చేస్తారా?

శ్రీ కె జానారెడ్డి:—ఈ విషయంలో ఒకసారి అప్పుదారులు ఆర్బిట్రేషన్‌కు పోవడం జరిగింది. దాని తరువాత డిస్ట్రిక్ట్ మునిసిఫ్ కోర్టుకు పోవడం జరిగింది. అక్కడ అప్పుదార్లకు అనుకూలంగా తీర్పు వస్తే దానిపై బ్యాంకు వారు హైకోర్టుకు వెళ్లటం జరిగింది. అది హైకోర్టులో సింగిల్ బెంచికి పోవడం జరిగింది. అక్కడ బ్యాంకు వారికి అనుకూలంగా తీర్పు వస్తే దానిపై అప్పుదారులు ఫుల్ బెంచికి అప్పీలు చేసుకున్నారు. ఫుల్ బెంచి బ్యాంకును అప్పు కట్టటం సమంజసం అని తీర్పు ఇస్తూ బ్యాంకు కార్యదర్శి తన డ్యూటీ పెర్ఫార్మెన్స్‌లో లోపం వుంది అనే అబ్జర్వేషన్ చేయగా 1978 లో అతనిని సెన్సూర్ ఇచ్చి వదిలిపెట్టటం జరిగింది. 1983 జూలై లో చార్జిషీటు దాఖలు చేయడం జరిగింది. ఒకసారి హైకోర్టు తీర్పు ఇచ్చిన తరువాత ప్రభుత్వం పునరాలోచించడం సమంజసంగా వుండదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి (కల్వకుర్తి):—హైకోర్టు తీర్పు టెక్నికల్, లీగల్ మెరిట్స్ మీద ఆధారపడి వుంటుంది. ఆ తీర్పులోనే ఈ మాట కూడా చెప్ప బడింది. ట్రాక్టర్ రైతులకు డెలివర్ కాలేదని చెప్పబడింది. కాని రైతులు చెక్కు తీసుకొన్నారు ట్రాక్టర్లు అందకపోయినా చట్ట రీత్యా బ్యాంకుకు దానితో సంబంధం వుండదని తీర్పు యిచ్చింది. రైతుల యొక్క ప్రత్యేకమైన యిబ్బందిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వారికి ఎలాంటి సహాయం చేయబోతున్నది?

హైకోర్టు తీర్పులో అంక్షలు మాత్రం విధించబడలేదు. Delicate distinction has to be drawn between the technical merits of the Judgement of the High Court and the consideration to be shown to the farmers who are finding themselves an extraordinary plight. ఈ విషయం ప్రభుత్వం గుర్తిస్తుందా ?

Mr. Speaker :— Anyway, High Court Judgement is there which is binding on both the parties.

Sri S. Jaipal Reddy :— Sir, I am afraid that the Chair has not followed my question. There are certain pieces of legislation which are struck down by the High Court or Supreme Court. Are we not reconsidering the matter ? We are validating with retrospective effect. The High Court Judgement is only about the legalistic aspects of the issue.

శ్రీ కె. జానా రెడ్డి :— టెక్నికల్ యాస్పెక్ట్‌లో కోర్టు తీర్పు ఇచ్చినప్పటికి మోరల్‌గా ప్రభుత్వం ఎందుకు ఆలోచించకూడదని సభ్యులు అడుగుతున్నట్లుగా నాకు అర్థం అవుతున్నది. కోర్టు మోరల్ అండ్ టెక్నికల్ రెంటిని దృష్టిలో వుంచుకుని తీర్పు ఇవ్వవలసిందనే భావం అందరకూ తెలుసు.

Sri S. Jaipal Reddy :— Sir, how can we allow the Minister to get away with this wonderful answer ?

Mr. Speaker :— When the matter is settled in the High Court, what can he do?

Sri S. Jaipal Reddy:—Sir, it is not settled. We want the Chief Minister to understand and answer.

Mr. Speaker :— What do you want inspite of the High Court Judgement ?

(Interruptions) ..(Bell)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— అప్పు తీసుకోకుండానే చెల్లించాలంటారా ? ప్రపంచంలో ఎక్కడయినా అప్పు తీసుకోకుండా చెల్లించాలనే సిద్ధాంతం వుందా ?

శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు :— కొల్యూడ్ అయి చెక్స్ డ్రా చేయబడ్డాయని హైకోర్టు చెప్పలేదు. ట్రాక్టర్లు రైతులకు ముట్టలేదని చెప్పారు...

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :— రైతుల పేర చెక్స్ ఇష్యూ అయిన మాట వాస్తవమే, చెక్స్ ట్రాన్స్‌పోర్టు కంపెనికి వెళ్ళాయి. చెక్స్ ముట్టినట్లు రైతులు సంతకం పెట్టిన మాట వాస్తవమే. అందువల్ల రైతులపై చట్టరీత్యా పూర్తి బాధ్యత వుంటుందని సాంకేతికంగా ఆలోచించి చెప్పిన తీర్పు అది. చెక్స్ తీసుకున్నా డబ్బు ముట్టలేదు, ట్రాక్టర్సు అందలేదని కూడా హైకోర్టు స్పష్టం చేసింది. హైకోర్టు మోరల్‌గా ఆలోచిస్తుందనే కొత్త సిద్ధాంతం చెబుతున్నారు. మోరల్ రెస్పాన్సిబిలిటి ఇట్లాగే వుంటుందా ?

శ్రీ కె. జానా రెడ్డి:—కోర్టు జడ్జిమెంటు నా వద్ద వుంది. సభ్యులుకోరితే టేబుల్ మీద పెడతాము. చెక్కులు ముట్టిన తరువాత 11 నెలల తరువాత కొంతమంది ఫిర్యాదు చేయడం జరిగింది. కొంతమంది మూడు ఇన్‌స్టాల్‌మెంట్స్ బాకీ కట్టారు. తరువాత ప్రభుత్వానికి విన్నపం వచ్చింది. అంటే మధ్యలో లక్ష్మి ఇంజనీరింగ్ కార్పొరేషన్‌కు, రైతులకు మధ్య ఏమి వున్నదో అర్థం కాకుండా వుంది. లక్ష్మి ఇంజనీరింగ్ కార్పొరేషన్ రైతులు కొల్యూడ్ అయినట్టు వుంది.

శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు :— లక్ష్మి ఇంజనీరింగ్ వారూ, రైతులూ కొల్యూడ్ అయ్యారని కోర్టు తీర్పులో వున్నదా ? It is the Bank Management and the Secretary concerned that has colluded with the Lakshmi Engineering Corporation and encashed the cheques-not the ryots. బలవంతంగా జప్తు చేస్తుందా వాయిదా కట్టకుండా ఏమి చేస్తారు ?

Mr. Speaker :— What the Government can do now ?

Sri M. Venkaiah Naidu :— Sir, only the remedy is - there are two ways. One is that the Government can direct the Bank to write off the loan. Secondly, action can be taken against the Secretary and the Management who have misappropriated the amount. These two things can be done.

గౌ. సభ్యుడు :— అధ్యక్షా, ఆ ప్రాంతంలో ప్రతి బ్యాంకులో ఇటువంటి అవకతవకలు జరుగుతున్న మాట వాస్తవం, రైతులు కొల్యూడ్ కావడం లేదు. బ్యాంక్ ఆఫీసర్స్. మేనేజిమెంటు కుమ్మక్కుఅయి గోల్‌మాల్ చేస్తున్నారు. ఇందులో పై అధికారుల ప్రమేయం వుంది కనుక మంత్రిగారు తుణ్ణంగా విచారణ జరిపించవలసివుంది.

శ్రీ కె. జానారెడ్డి :—ఇప్పుడు సెక్రటరీ మీద చార్జిషీటు ఎలాగో వేయడం జరిగింది ప్రభుత్వం తిరిగి పునరాలోచన చేసి కోర్టు ఫైండింగ్స్ ఏమైనప్పటికీ మళ్లీ ప్రాక్టికల్ విచారణ జరిపించి వాస్తవంగా రైతులకు మోసం చేసినట్లుగా భావిస్తే తప్పనిసరిగా వారికి సహాయం చేయడానికి ప్రభుత్వం వుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఇదేమో సహకార సంఘం అయిపోయింది. ఈ ట్రాక్టర్స్ ముట్టినట్లు సూపర్వయిజరు, ఫీల్డు ఆఫీసరు ధృవపరచవలసి వుంటుంది. అసలే ట్రాక్టర్సు లేకుండా ధృవపరచిన వారిని సస్పెండు చేయాలి. ట్రాక్టర్లు ముట్టలేదని, హైకోర్టులో అంగీకరించబడింది. ఆ కనసరన్డ్ అధికారిని శిక్షించాలి. మంత్రిగారు యీ విషయం దృష్టికి తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి (రాజమండ్రి) :-లక్ష్మి యింజనీరింగు కంపెనీతో ఆనాడు జరిగిన సంఘటనకు సంబంధించి ఒక విషయం నాకు తెలుసు. ఇక్కడ బ్యాంకువారు చెక్‌లు యిస్తే రైతులు అమాయకంగా మోసపోయారు, వెంకయ్య నాయుడు గారు చెప్పిన మూడు సంఘటనలే గాకుండా అనేక సంఘటనలు వున్నవి. గుంటూరు జిల్లాలో రైతులను అనేక మందిని మోసం చేశారు.

ట్రాక్టర్లు యిష్యూ చేయకుండా మొత్తం దుర్వినియోగం చేసిన సంగతి తెలుసు. ముఖ్యంగా లక్ష్మి కంపెనీ మీద ఏ చర్య తీసుకోవాలో ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ అన్నాబత్తుల సత్యనారాయణ (తెనాలి) :—ఆ లోన్సు పెట్టుకున్నప్పుడు బ్యాంకు ప్రెసిడెంటు కాంగ్రెస్ (ఐ) కి సంబంధించిన వ్యక్తి వున్నాడు. 78లో అప్లికేషన్సు పెట్టుకుంటే లోన్సు ఇప్పిస్తామని బ్యాంకుకు తీసుకువెళ్లి రైతులు ముగ్గురిచేత చెక్ ముట్టినట్లు సంతకం పెట్టించి ఆ ల్యాండు మార్టిగేజ్ బ్యాంకు ప్రెసిడెంటు ఆ ట్రాక్టరు కంపెనీ వారు కలసి ఆ చెక్‌ను మార్చుకున్నారు. రైతులను, ఇంకా మూడు నెలల్లో వస్తుంది, ఆరు నెలల్లో వస్తుంది అని మోసం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వములో యీ ప్రశ్న అసెంబ్లీలో వచ్చింది. 4 సంవత్సరాలు ఏమి చేశారో తెలియదు. ఇప్పుడు వెంకయ్యనాయుడు గారు గట్టి ప్రయత్నం చేసినట్లుగా లేదు. అప్పుడు యింత గట్టిగా ఎందుకు ప్రయత్నం చేయలేదో తెలియదు. రైతులకు అన్యాయం జరిగింది. బ్యాంకు వారు డబ్బు యిచ్చారు, చెక్‌లమీద సంతకం పెట్టారు, గాబట్టి, బ్యాంకువారి తప్పు లేదు. ఆ ఎల్.ఎం.బి. ప్రెసిడెంటు మీద చర్య తీసుకోవాలి. ఆనాడు చర్య తీసుకోడానికి ప్రయత్నం చేస్తే కొంత మంది మంత్రులు దానిని మాఫీ చేయడానికి ప్రయత్నం చేశారు. గత నాలుగైదు సంవత్సరాలుగా జరిగిన చరిత్ర యీ ప్రభుత్వంలోకి వచ్చింది. ఏది ఏమైనా రైతులకు అన్యాయం జరిగింది. దానిని విచారణ జరిపించడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని మంత్రిగారు చెప్పారు. ఇది లోగడ కాంగ్రెస్ ప్రభుత్వములో జరిగిన విషయమని చెబుతున్నాను.

శ్రీ టి. ఎస్. ఎల్. నాయకర్ (పంపర) :—రైతులకు డబ్బు ముట్టలేదు. ఆ డబ్బును రైటాఫ్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ బి. హెచ్. భూపతిరావు (పాలేరు) :—సహకార సంఘాలు మొత్తం కుళ్లిపోయిన సంగతి తెలుగు దేశం పార్టీకి తెలుసు. స్పెసిఫిక్‌గా ప్రశ్న వేస్తే సమాధానం రాదు, జనరల్‌గా వేస్తే దీనికి సంబంధం లేదు అంటున్నారు. ముందు రిపోర్టు చేసిన తరువాత ఎంక్వయిరీ జరిపినప్పుడు, హైకోర్టు నుండి వారు స్టే తెచ్చుకునేవరకు యీ ప్రభుత్వం ఏమి చేసింది? ఇలాంటివి సహకార సంఘాలలో జరుగుతున్న అన్యాయాల గురించి ముఖ్యమంత్రిగారికి సహకార మంత్రిగారికి విన్నపాలు యిచ్చాము. వాటి మీద ఏంక్వయిరీ లేదు. స్పెసిఫిక్‌గా చెబితే వెంటనే యాక్షను తీసుకోకుండా ప్రెసిడెంటు కోర్టుకు వెళ్లే వరకు ఆగడం న్యాయం కాదు. ఈ స్పెసిఫిక్ కేసు మీద వారిని శిక్షించడం మంచిది.

శ్రీ సి.హెచ్. విజయరామరాజు (బాపట్ల) :—మంత్రిగారు దర్యాప్తు చేస్తున్నామంటున్నారు, మళ్లీ ఎంక్వయిరీ చేస్తామంటున్నారు. ఈ లోపల రైతుల మీద ఏమి చర్య తీసుకోకుండా ఆగుతారా? వారి ఆస్తులు జప్తు చేయుమని ఒక ప్రక్క ఆదేశాలు యిచ్చారు. మంత్రిగారి హామి దృష్ట్యా రైతుల మీద ఏమి యాక్షను తీసుకోకుండా అప్పటి వరకు ఆగుతారా?

శ్రీ కె. జానారెడ్డి :—సభ్యులు వ్యక్తపరుస్తున్నట్లుగా 1969 లో జరిగి 7 లో కోర్టుకు వెళ్లి 82 లో హైకోర్టుకు వెళ్లడం జరిగింది, యివాళ సమాధాన చెప్పడం జరుగుతున్నది. యాతను ఏమి తీసుకున్నారు, ఏమి తీసుకోలేదు ప్రభుత్వానికి తెలుసా తెలియదా అంటే ప్రభుత్వానికి క్షుణ్ణంగా తెలుసు. సహకార సంస్థలలో జరుగుతున్నటువంటి వ్యవహారాలు క్షుణ్ణంగా పరిశీలించి వాటిని మంచి మార్గములో పెట్టడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని సభ్యులకు తెలియజేస్తూ జరిగిన విషయాల మీద పునరాలోచించి వెంటనే ఒక కమిటీ ద్వారా పరిశీలించి వారికి న్యాయం జరిపించడానికి తప్పనిసరిగా చూస్తామని చెబుతున్నాను. కమిటి నిర్ణయం వచ్చే వరకు రైతుల అప్పులు నిలుపుదల చేయడములో ప్రభుత్వానికి అభ్యంతరం లేదు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి (గద్వాల) :—వారి నుండి వసూలు చేయకుండా ఏమి చర్య తీసుకుంటారు ? ఎంక్వయిరీ చేస్తాము, మళ్లీ రికన్సిడరు చేయిస్తామని మంత్రిగారు చెప్పారు. పెండింగ్ కలక్షన్సను వెంటనే స్టాప్ చేస్తారా లేదా ?

శ్రీ కె. జానారెడ్డి :— నేను తెలియపర్చాను. తిరిగి విచారణ జరిపించేంత వరకు యీ అప్పులను నిలుపుదల చేస్తామని చెప్పాను. ఇది 1969 నుండి 82 వరకు జరిగిందని సభ్యులు గుర్తించాలి.

## Misappropriation of funds in Guntur District Co-op. Market Society

37—

*984–Q.-Sri G. Muddukrishnamma Naidu (Puttur) :—Will the Minister for Agriculture, and Co-operation be pleased to state:

(a) whether it is a fact that there was misappropriation of funds in the Guntur District Co-operative Market Society in the purchase of oil barrels to store Palmolien oil and one barrel was bought for Rs. 280 instead of Rs. 220 ;

(b) the name of the Firm or Company from which the oil barrels were purchased ;

(c) whether it is a fact that the President of the Guntur Dist. Cooperative Market Sosiety is misusing funds in purchase of clothes from Chirala ; and

(d) if so, the action taken against that Society ;

వ్యవసాయ, సహకార శాఖల మంత్రి (శ్రీ కె. జానారెడ్డి):—

(ఎ) నిధుల దుర్వినియోగం జరిగినట్లు కనిపించలేదు. అయితే, గుంటూరుజిల్లా సహకార అధికారి ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టంలోని 51వ విభాగం క్రింద నిర్వహించిన విచారణలో రూ. 20,000/—మొత్తం

దురుపయోగం అయినట్లు తెలియజేశారు. అమ్మకంపన్ను, ఎక్సైజు డ్యూటీ, హైదరాబాదు నుండి ఉచిత రవాణాతో కలిపి ఒక్కొక్క నూనె పీపాను రూ.210 కి మాత్రమే కొనడం జరిగింది.

(బి) హైదరాబాదులోని మెస్సర్స్ సౌత్ ఇండియా బ్యారల్స్ ప్రైవేటు లిమిటెడ్.

(సి) లేదండీ.

(డి) ఇది ఉత్పన్నం కాదు.

శ్రీ జి. ముద్దుకృష్ణమ్మ నాయుడు (పుత్తూరు) :—అధ్యక్షా, ఈ ఎంక్వయిరీ ఎవరైనా ఒక స్పెషల్ ఆఫీసరు చేసారా ? లేకపోతే అచ్చట దీనికి బాధ్యులైన ఆఫీసర్సు ఇచ్చిన సమాధానం మంత్రిగారు చెబుతున్నారా ? ఎక్కడైనా దుర్వినియోగం జరిగిందని సభ్యులు ప్రశ్న వేసినప్పుడు వారిని ట్రాన్స్‌ఫర్ చేయకుండా అక్కడే ఉంచి వారినే ఇన్ఫర్మేషను అడిగితే కరెక్టు ఇన్ఫరేషను ఏ విధంగా వస్తుందో మాకు అర్థం కావడం లేదు. అందుచేత అటువంటి ప్రదేశాలకు ఒక ఐ. ఎ. ఎస్. ఆఫీసరును పంపించి ఎంక్వయిరీ చేయించి రిపోర్టు తెప్పించుకుంటే బాగుంటుంది. అప్పుడే న్యాయం జరగడానికి అవకాశం ఉంటుంది. ఇప్పుడు ఆ బ్యాంకు అధికారులు ఇచ్చిన సమాధానమే మంత్రిగారు చెబుతున్నారా ?

శ్రీ కె. జానారెడ్డి :—రీజనల్ జాయింటు రిజిస్ట్రారు, ఒంగోలు వారు ఎంక్వయిరీ చేయడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—మంత్రిగారు 20 వేల రూపాయలు దురుపయోగం అయిందని అంగీకరించారు. ఆ దురుపయోగం అయిందని ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి ? దీనికి బాధ్యులైన అధికారులను ట్రాన్స్‌ఫర్ చేయకుండా అక్కడనే ఉంచి వారినే సమాధానం అడగడం ఏమిటి ? అచ్చటి అధికారిని మార్చడం ఏమైనా చేసారా ? లేకపోతే ఇప్పుడైనా చేస్తున్నారా ? ఈనాడు సహకార సంస్థలు స్వాహాకార సంస్థలుగా మారుతున్నవని మంత్రిగారు కూడా గమనించే ఉంటారు.

శ్రీ కె. జానారెడ్డి :— ఈ దురుపయోగానికి బిజినెస్ మేనేజరు, ప్రెసిడెంటు, డైరక్టరు, ఈ కంపెనీ దగ్గర ఉండి బారల్సు తీసుకొని పోయిన వారి మీద బాధ్యత ఫిక్సు చేసి సర్‌ఛార్జి చేయడానికి నిర్ణయించారు.

శ్రీ అన్నాబత్తుల సత్యనారాయణ :—ఇది ఎప్పుడు జరిగింది ? ఇందులో చాలా కథలు ఉన్నాయి.

శ్రీ కె. జానారెడ్డి :—1982లో ఎంక్వయిరీ జరిగింది.

శ్రీ అన్నాబత్తుల సత్యనారాయణ :— ఇది 1981 డిశంబరులో జరిగింది. ఈ కంపెనీ ఎవరిది ?

శ్రీ కె. జానారెడ్డి :—సౌత్ ఇండియా బేరల్సు కంపెనీ, హైదరాబాదు.

శ్రీ అన్నాబత్తుల సత్యనారాయణ :—ఆయన ఒక మాజీ మంత్రిగారి కుమారుడు. 1981 నవంబరులో 30 లక్షల రూపాయలు పెట్టి కొన్నారు. కొన్న వెంటనే ఆ సొసైటీకి ప్రెసిడెంటుగా ఉన్న రామస్వామి రెడ్డి గారితో కుమ్మక్కయి ఒక్కొక్క నూనె పీపాను 60 రూపాయలు పెచ్చుకు అమ్మడం జరిగింది. అప్పుడు మేము ఒక పిటిషను ఇవ్వడం జరిగింది. దానిమీద విచారణ జరుపకుండా మా కాగితాలు బుట్టదాఖలు చేసారు. అందుచేత ఇప్పుడు దానిమీద తిరిగి విచారణ చేయించాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్ :—ఆ మాజీ మంత్రిగారు ఎవరు? ఆ మాజీ మంత్రి గారి కుమారుని పేరు ఏమిటి?

శ్రీ అన్నాబత్తుల సత్యనారాయణ :—ఆ మాజీ మంత్రిగారి పేరు శ్రీ కొంణేటి రోశయ్యగారు.

శ్రీ కె. జానారెడ్డి :— 20 వేల రూపాయలు దురుపయోగం జరిగిందని రెస్పాన్సిబిలిటీ ఫిక్సు చేయడం జరిగింది. సభ్యులు వ్యక్తం చేసినట్లు ఎంక్వయిరీ రిపోర్టు టెక్నికల్ వారితో ఎసెస్ చేయిస్తే బాగుంటుందనే అబ్జర్వేషను ఇచ్చి తరువాత పూర్తి నిర్ణయం చేసారు. ఇప్పుడు తిరిగి సంపూర్ణంగా ఎంక్వయిరీ చేయిస్తే బాగుంటుందనే ఉద్దేశం ఉంది.

## Harrasment of attendents of Patients by class IV employees in Govt. Hospitals

38—

* 985 Q- Sri Vasantha Nageswara Rao (Nandigama) :— Will the Minister for Medical and Health be pleased to state:

(a) whether the Government are aware of the fact in the Government Hospitals in the State the Class IV employees are harrasing the attendents of the patients by asking money for every movement in the hospitals;

(d) if so, the action taken by the Government to safeguard the patients by punishing such staff; and

(c) whether the Government will consider the inter–district transfers of the Class IV employees in the Hospitals?

వైద్య, ఆరోగ్య శాఖామంత్రి శ్రీ ఎస్. రామమునిరెడ్డి:—

(ఎ) అవునండి.

(బి) ఫిర్యాదులు అందినప్పుడు బాధ్యులైన వ్యక్తులపై క్రమ శిక్షణా చర్య తీసుకొని వారిని దండించడం జరుగుతున్నది.

(సి) నాల్గవ తరగతి సిబ్బంది పదవులు స్థానికీకరణ పథకం క్రింద సంస్థాగత పదవులు, వీరి నియామక విషయంలో ప్రతి ఆసుపత్రి ఒక ప్రత్యేక

యూనిటు, ఆరు సూత్రాల పథకం క్రింద ప్రజా శ్రేయస్సు దృష్ట్యా మాత్రమే వీరి అంతర్ స్థానిక బదిలీలకు అనుమతించడం జరిగింది.

శ్రీ వి. నాగేశ్వర రావు :—గవర్నమెంటు హాస్పిటల్సులో ఉన్న నాల్గవ తరగతి ఉద్యోగస్థులు, వచ్చిన రోగులకు బ్లడ్ సక్కర్సుగా ఉన్నారు. రోగులను లోపలకు తీసుకొని వెళ్ళేటప్పుడు, బైటకు తీసుకొని వచ్చేటప్పుడు— ఏమి చేయాలన్నా వారు చేసే ఎరేంజ్‌మెంటు ఇంతా అంతా కాదు. వారు ఉద్యోగంలోకి వచ్చి నప్పటి నుంచి రిటైర్ అయ్యే వరకు అక్కడే ఉండడం వల్ల మోనార్కులుగా తయారవుతున్నారు. అచ్చటినుంచి వారిని ఎందుకు ట్రాన్స్‌ఫర్ చేయరు? అచ్చట వారియొక్క అవినీతిని అంతమొందించకపోతే రోగులకు చాలా ఇబ్బందిగా ఉంటుంది. వారి బాధ చాలా ఉంది. అందు చేత వారిమీద ఏ రకమైన చర్య తీసుకుంటారో మంత్రిగారు చెబుతారా ?

* శ్రీ ఎస్. రామముని రెడ్డి :—అటువంటి చర్యలకు పాల్పడిన వారి మీద చర్యలు తీసుకోవడం జరిగింది. ట్రాన్స్‌ఫర్ గురించి. The Andhra Pradesh public Employment Order, 1975 which is commonly called as the Presidential Order puts restriction on transfer of Employees from one local cadre to another- అందుకు ఇది గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు వెళ్ళాలి. ఇది నాల్గవ తరగతి ఉద్యోగస్థులందరికి వర్తిస్తుంది కనుక ఈ ట్రాన్స్‌ఫర్ ఇస్యూ గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు వెళ్ళాలి. మేము సర్ప్రయిజు విజిట్సు చేస్తూ అటువంటి వారిమీద చర్యలు తీసుకోవడం జరుగుతున్నది.

శ్రీ వి. నాగేశ్వరరావు :—అంతర్ జిల్లా బదిలీలు అయినా చేయిస్తారా?

* శ్రీ ఎస్. రామముని రెడ్డి :— ఆ విధంగా బదిలీ చేయడానికి కూడా లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—కాన్సర్ హాస్పిటల్‌లో పేషంట్సును డబ్బులు అడుగుతున్నారని-అన్ని వివరాలతో ఒక పిటిషను నా దగ్గర ఉంది. అది తమకు అందజేస్తున్నాను. అది తమరు ముఖ్యమంత్రిగారికి అందజేసి దానిమీద తగు చర్య తీసుకోమనండి. పిటిషనును స్పీకరుగారికి అందజేయడమైనది.

Sri A. Madan Mohan(Siddipet):—Is the Minister aware that need not be reffered to Govt. of India? But the State Government has certainly the jurdisdiction vested in it to exercise in such abnormal cases where the Government can pass orders to transfer these people.

* శ్రీ ఎస్. రామముని రెడ్డి:—సభ్యులు చెప్పిన సూచన పరిశీలిస్తామని మనవి చేస్తున్నాను.

Damage of Boiler in Kothagudem Threnal Power Station

39—

*404-Q.—Sri Indrasena Reddy (Malakpet):— Will the Minister for Finance be pleased to state:

9-30 a.m. (a) the loss incurred by the Government due to the damage done to the boiler immediately after the second stage of the Kothagudem Thermal Scheme was commissioned ;

(b) whether it is a fact that it is due to the defective manufatcuring of the equipment by the BHEL ; and

(c) if not, the reasons therefor ?

ఆర్థిక శాఖా మంత్రి (శ్రీ నాదెండ్ల భాస్కర రావు):—(ఎ) కొత్తగూడెం థర్మల్ పథకం మొదటి దశ పథకం విస్తరణ యే ఈ రెండవ దశ. ఇందులో ఒక్కొక్కటి 60 మెగావాట్లు శక్తిగల రెండు యూనిట్లు ఉన్నాయి. జపాను తయారీ బి.హెచ్.ఐ.బాయిలర్లు జపానులోని హిటాచి వారి టర్బైన్లతో ఇవి నెలకొల్పారు. ఈ బాయిలర్లు చెడిపోవడం జరగలేదు. కనుక నష్టమేమి సంభవించలేదు.

(బి) ఇది డిజైనులలోపం.

(సి) పై (బి) ఖండానికి ఇచ్చిన సమాధానం దృష్ట్యా ఈ ప్రశ్నకులేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—బి.హెచ్.ఇ.ఎల్. కంపెనీ లోపమా అని అడిగితే కంపెనీ లోపము అని చెప్పారు. ఆ రోజు ఈ యూనిట్ ని స్టార్టు చేసే ముందు బి.హెచ్.ఇ.ఎల్. ఇప్పుడే ప్రారంభం చేయవద్దు, సాంకేతికంగా దీనికి ఇంకా కొన్ని మరమత్తులు చేసేది ఉంది అని చెబితే కూడా వారు రిటెన్ గా ఇచ్చినప్పటికి కూడా ఎవరో విద్యుత్ బోర్డులో ముఖ్యమైన వారి జన్మదిన కానుకగా దీనిని ప్రారంభించాలి, ఏది ఏమైనా సరే ప్రారంభించాలి అని చెప్పి ప్రారంభించడంవల్ల ఈ బోయిలర్ చెడిపోయింది. బి.హెచ్.ఇ.ఎల్. దీనిని నడిపించవద్దు అని చెప్పినా కొన్ని సవరణలు ఉన్నాయి అని చెప్పి బోర్డుకి సలహా ఇచ్చిందా? దానివల్ల కోట్ల రూపాయలు నష్టమేగాకుండా 480 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కావలసినటువంటిది 180 మెగావాట్లకు తగ్గిపోయిన విషయం వాస్తవమేనా?

శ్రీ నాదెండ్ల భాస్కరరావు:—ఇది వాస్తవానికి 1వ 2వ స్టేజస్ చక్కగా పని చేస్తూ ఉన్నాయి. మూడవ స్టేజికి వచ్చేసరికి కేంద్రం వారు ఇండిజినెస్ తీసుకోవాలని చెప్పి బి.హెచ్.ఇ.ఎల్.కి కేంద్ర ఎలక్ట్రిసిటీ బోర్డు వారి సలహా మేరకు మన డిజైన్స్ కాకపోయినప్పటికి కూడా—చెక్ కొలాబరేషనుతో బి.హెచ్.ఇ.ఎల్. పని చేస్తోందని చెప్పి గౌరవ సభ్యులందరికి తెలుసు — చెక్ కొలాబరేషను వారు బి.హెచ్ ఇ.ఎల్. తో కలిసి వారు డిజైన్స్ ఇచ్చినవి సక్రమంగా అక్కడ పని చేయడం లేదు తప్పితే ముందుగానే ప్రారంభించిన కారణంగా చెడిపోవడం కాదు. అయితే ఇందులో జరిగిన లోపాలు కేంద్ర ఎలక్ట్రిసిటీ బోర్డు వారు మన వారు కూడా కనుగొని ఈ లోపాలను ఏ విధంగా సరి చేయాలి అని చెప్పి ఒక కమిటీని వేస్తే ఆ కమిటీ కొన్ని సజెషన్సు ఇవ్వడం కారణంగా వాటిని ఆధారము చేసుకుని వీటిని చక్కగా సమగ్రంగా

మామూలు పరిస్థితులలో నడిపించడానికి పరిస్థితులు కల్పించడానికి మాత్రమేనవి మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:— నేను స్పెసిఫిక్‌గా అడిగాను. బి.హెచ్.ఇ.ఎల్. వారు ఈ మెషినరీని అప్పుడే ప్రారంభం చేయవద్దని చెప్పి మీకు సలహా ఇచ్చారా? ఎంత నష్టము జరిగింది. అసలు ఎంత విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కావలసినటువంటిది ఇప్పుడు ఎంత ఉత్పత్తి అవుతున్నది?

శ్రీ నాదెండ్ల భాస్కరరావు :—దానిని అప్పుడే స్టార్టు చేయవద్దని చెప్పి బి.హెచ్.ఇ.ఎల్. వారు చెప్పలేదు. దీనివల్ల ఎంత నష్టము అని చెప్పడం ఎస్టిమేటు వేయడం చాల కష్టము. కారణం ఏమిటంటే వారు అవి అన్నీ పని చేయడానికి వారు స్టేజి బై స్టేజి, స్టెప్ బై స్టెప్ చేస్తున్నారు. కాబట్టి ఒక్కొక్క సారి 10 మెగావాట్లు ఒక్కొక్కసారి 5 మెగావాట్లు ఉండవచ్చు. అది ఎస్టిమేటు వేయడం కష్టం.

## Non-Payment of Compensation to the Land Acquired by National Thermal Power Corporation in Ghanapur Village, Medchal Constituency

40—

*409—Q—Smt. Uma Devi (Medchal):—Will the Minister for Finance be pleased to state :

(a) whether it is a fact that National Thermal Power Corporation has acquired 150 acres of land in Ghanapur village in Medchal constituency ;

(b) whether it is also a fact that the N. T. P. C. has not paid compensation to the ryots so far ;

(c) if so, the reasons therefor ;

(d) whether there is any proposal to appoint one person in each family affected due to land acquisition ; and

